


శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి


# శ్రమతో సేవ – సేవతో కైవల్యం మాసపత్రిక

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్
ఎడిటర్: గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

నేపథ్యం: సాధన – శరణాగతి

సంపుటి: 01 సంచిక: 08
01-March-2018


శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ – సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యము గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి వాదా బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

**గమనిక** : ఎవరైనా ఈ e-magazine లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

**శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం**

http://saimastersevatrust.org/Speeches/True_Meaning_of_Resorting_to_Sadguru.mp3

సార్ ఈ సత్ సంగం లో గురువు నాశ్రయించుట లో వచ్చే ముఖ్య మైన అడ్డంకులు ఏమిటో, ఆశ్రయించాము అనుకొనుటకు కు గీటు రాయి ఏమిటో, ఎలా సద్గురు సమాశ్రయం సార్ధకం చేసుకోవచ్చో "జ్ఞానేశ్వరి" భగవత్ గీత నుండి, స్వామి సార్ కు ఇచ్చిన అనుభవాలను (మన అనుభవాన్ని లేదా వెనక్కి తిరిగి చూసుకునే గుర్తింపు) పురస్కరించుకుని నియమపాలన ద్వారా ఎలా సాధ్యమో వివరిస్తారు.

కర్మణా మనసా వాచా సర్వధారాధయేత్ గురుం | దీర్ఘ దండం నమస్కృత్య నిర్లజ్జో గురు సన్నిధౌ ||


G. సాయి సుబ్రహ్మణ్యం (తిరుపతి), శ్రీ సుబ్బరామయ్య సార్ తో తనకు గల అనుబంధాన్ని ఇలా పంచు కొంటున్నాడు.

**గురు పరిచయం :**

నా చిన్నతనంలో open heart surgey అయిన తరువాత వైద్య సదుపాయం లేని ఒక పల్లెటూరులో ఉండేవారము. ఆ సమయంలో ఒకసారి నాకు కల్గిన తీవ్ర అస్వస్థత (కండ్లు తేల వేయడం) బాబా దయ వల్ల నయం కావటంతో మా నాన్నగారై న శ్రీ రామశాస్త్రి కి, మా అమ్మ గారైన శ్రీమతి లక్ష్మిగారికి బాబాపై విశ్వాసం కల్గింది. శ్రీ భరద్వాజ మాస్టర్ వ్రాసిన సాయి లీలామృతం ద్వారా, ఆరతుల ద్వారా బాబాను ప్రార్థిస్తున్న వారికి శ్రీ భరద్వాజ మాస్టరి దర్శనమప్పుడు "సత్సంగం చేసుకోమన్న" సందేశం లభించింది. దానిని ఆచరింప చేసే పరిస్థితులు కల్పించి నిత్య సత్సంగం అలవాటు అవటం జరిగింది. నాకు ఎంసెట్ లో ర్యాంకు వచ్చి engineering లో seat వచ్చినప్పుడు మా నాన్నగారు శ్రీ వెంకయ్య స్వామి వారి సన్నిధి దర్శించుకొని 3 నిద్రలు చేయాలనే మొక్కుతో నాకు ప్రధమంగా శ్రీ స్వామి సమాధి దర్శనం, శ్రీ సుబ్బరామయ్య సార్ భౌతిక దర్శనం లభించాయి.

అప్పటికే (1996 సం||) శ్రీ సార్ గొలగమూడి లోవెంకయ్యస్వామి సమాధిమందిరం ప్రక్క ఇంట్లో ఉంటూ సార్ రూంస్టోర్ రూమ్ గాను, సత్సంగ మందిరంగాను కూడా చేసిన రోజులవి. మా అమ్మగారు నిత్య సత్సంగం చేసుకోవటం శ్రీ సార్ ఎంతో ప్రోత్సహిస్తూ సార్ వద్ద ఉన్న ధ్యానయోగ సర్వస్వం వ్రాతపత్రిలోని విషయాలు, మాస్టారి మంచిమాట వ్రాతప్రతి విషయాలు వివరించే రోజులవి. సార్ కు నేను హైదరాబాదులో వుండగా 1999సం|| లో వ్రాసిన letter లో శ్రీ నాంపల్లి బాబా గారి సన్నిధిని ఎలా సద్వినియోగం చేసుకోవాలని వ్రాసిన మొదటి letterకు ప్రత్యుత్తరంగా బాబా మన పరికరం(మనస్సు) మంచిది, పదునైనది అయితేనే విశ్వం రూపం లోని గురుసేవ చేయగలం, వారి సన్నిధిలో మౌనంగా మనసు నిలుపుతూ చేయవలసిన ప్రార్ధన, కర్తవ్యం, నాలో ముఖ్యంగా రావలసిన మార్పు చెప్పారు (ఆ letter ఇచ్చట మొదటి letter గా జతపరచటమైనది).


శ్రీ షిర్డీ సాయిబాబా


ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


**సద్గురు దరికి చేర్చుకోవటం (పులి నోట బడ్డ పేట):**

బెంగుళూరు లో చదువుకుంటూ గొలగమూడి వచ్చిన తొలి సందర్భాలలోనే 2001లో నాకు శ్రీ సార్ గొప్పదనం ఏమాత్రం తెలియకున్నా నేనెవరితో ప్రస్తావించని నా బలహీనతల వలన పడే బాధలను శ్రీ సారుకు విన్నవించుకోనేలా (అంతఃప్రేరణ ద్వారా) చేయించారు. అదే సార్ భోధనా విధానమని తరువాత తెలిసింది. అది నాకు ఇప్పటికి ఆశ్చర్యమే! నా చదువులో వచ్చే ఆ ఇబ్బందికి వాచా అతి స్వల్పంగా చెప్పినా నాచే చివటం అమ్మ ,సుధీంద్రబాబు గార్ల రూపాలలోని దైవానికి నివేదించుకోనేల చేసి ఆ వ్యామోహం తాత్కాలికంగా అయినా ఇబ్బంది కాకుండా చేసి దివ్యంగా అతి తక్కువ సమయంలో నాచే నా మాస్టర్స్ చేయించారు. బెంగుళూరులో చదువుకోనేటపుడు నేను వ్రాసిన 3 నుంచి 5 పేజీల ఉత్తరాలను ఎంతో శ్రద్ధగా చదివి నాకు చెప్పవలసిన విషయాలు underline లు చేసి నేను గొలగమూడి వచ్చినపుడు ఎంతో సమయం వారి సాంగత్యం ప్రసాదించి వివరించటమే కాక దానికి అనువైన పరిస్థితులు కల్పించి చేయించేవారు. (ఆ కాలంలో(2002 సం||) పెద్దగా సర్ కు నేను పరిచయం లేకున్నా సర్ వ్రాసిన ప్రత్యుత్తరం లో నా సంస్కారానికి తగ్గ సందేశం ఫ్యూచర్ లో వచ్చే ఇబ్బందితో సహా వ్రాసి అందించే వారు. నేను అలా నడుచుకోలేకున్నా ప్రత్యామ్నాయ మార్గాలను వారే ఏర్పరిచి జరిపించేవారు). అలా ఒక రకమైన ప్రేమ పాశంతో నన్ను మొదటగా హరించారు. ఉదాహరణకు ఈ letter తరువాత ఇండస్ట్రియల్ job లోjoin అయిన తరువాత నాలో వచ్చే (శారీరక,మానసిక) ఇబ్బందులు వస్తే గుర్తిస్తూ అనారోగ్యం వచ్చే సమయానికి మా నాన్నగారికి letter వ్రాసి మా అమ్మగారు ఉంటే నాకు కొంత బాగుంటుందని మా అమ్మ గారు బెంగుళూరు వచ్చేలా చేసారు. నాకు అరుగుదల లేకపోవటం, కండ్లు తిరగటం మొదలగు వచ్చినా టెంబేలు పడనవసరం లేకుండా గొలగమూడి రప్పించుకున్నారు, తరువాత నా మనస్తత్వానికి సరిపడ P. hD కిపంపించారు. అది చిత్రంగా జరిగింది. ఒకసారి గొలగమూడికి వచ్చి వెళుతుండగా వెళ్ళేముందు శ్రీ సార్ "సాయి ! వెళ్ళాక నీ ఆరోగ్యం ఎలా ఉందో letter వ్రాయి" అని అంతలోనే సవరించుకొని "నీవు ఎలాగు 15 రోజులలోవస్తావు" కదా అన్నారు. అప్పటి నుండి సరిగ్గా 14 రోజులకు ఆఫీస్ నుండి సాయంత్రం ఇంటి కొచ్చేటప్పటికి UNCONSIOUS అయి తరువాత రోజు (15వరోజు) అమ్మ, నేను గొలగమూడి రావటం ,అప్పటి నుండి కొద్ది నెలలు సార్, స్వామి సాంగత్యంలోనే ఉండటం జరిగింది.

**సార్ చేయిమ్పిన గురువుపై ఆధారపడే మార్గాలు :**

శ్రీ సార్ నాచే వారిపై, భగవంతుడిపై ఆధారపడేలా చేయటం చాలా చిత్రంగాను, వివిధ సందర్భాలలో వివిధ రీతులలోనూ జరిగింది.గొలగమూడి లో ఉన్న ఒక సందర్భంలో phd చేసే అవకాశం ఉందని బెంగుళూరు నేను చదివిన కాలేజీ నుండి letter, విద్యానగర్ lecturer interview కు రమ్మని ఇంకో letter ఒకేసారి రాగా సార్ మనం own decisions తీసుకోరాదని స్వామి వద్ద చీటీలు వేయించారు. చీటీలు వేయబోతుంటే ఏమి వ్రాశావు అని అడిగారు. 1) PhD చేయమని శ్రీ స్వామి వారి ఆజ్ఞ 2) విద్యానగర్ లెక్చరర్ job ఇంటర్వ్యూ కి వెళ్ళమని శ్రీ స్వామి వారి ఆజ్ఞ అని చెబితే సార్ "స్వామివారికి ఏమి option ఇవ్వవా?" అన్నారు. "ఇంకొన్ని రోజులు ఇచ్చటనే ఉండమని" అని అంటే Right అన్నారు. **చీటిలు** స్వామి సమాధిపై వుంచి ప్రదక్షిణలు చేయమన్నారు. phd చేయమని చీటివస్తే phd కి apply చేయించారు. కాని మరోసారి phd అయిపోయిన తరువాత గొలగమూడి లోఉండాలన్న ప్రేరణ శ్రీసార్ ఇచ్చినదే అయినా ఏ collegeలో చేరాలన్న విషయం వచ్చినప్పుడు **దీక్ష**చేస్తే స్వామి చెబుతారు 7 రోజులు దీక్ష చేయి అన్నారు. 7 రోజులు సాధ్యమైనంత సమయం స్వామి గుడిలో వుండటం చేసిన తరువాత ఏమి సందేశం రాలేదు. 8 వ రోజు ఉదయం సార్ వద్దే కూర్చొన్నాను. సార్"ఏమి స్వామి ? ఇంకా గుడికి పోలేదు ? అన్నారు. 7 రోజులు అయి పోయింది సార్ అంటే ఇదే మన్నా వంకాయల బేరమా స్వామి సందేశం ఇచ్చే దాకా చేయవలసిందనే అన్నారు. నేను ఒక రకమైన బాధ, రోషంతోనే నేరుగా గుడికి వెళ్ళి "స్వామి! నన్ను సార్ పంపించారు. వచ్చాను. నీవు సందేశం ఇస్తావని పంపారు. (మీ ఇద్దరు చూసుకోండి అన్నట్లుగా) నాకేమి తెలియదు" అని ప్రార్ధిస్తునో (దెప్పుతోనో తిరిగాను). ఆ రోజు రాత్రి స్వామికి బదులు శ్రీ సార్ కలలో కనపడి"Quba engineering college


శ్రీ షిర్డీ సాయిబాబా


ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

లోచేరితే నా కిష్టమయ్యా"అని ఆదేశించి భగవంతుడు పిలిస్తే పలుకుతాడన్న విశ్వాసం కల్గించారు. పెండ్లి విషయంలో **ఆత్మ ప్రేరణ**ద్వారా "భార్య, అత్తగారు మాత్రమే వండితే తినే" నియమం పెట్టుకునేలా చేసి దానిని ప్రోత్సహించేవారు.

**సంస్కారాల మార్పు అనుభవైక వైద్యం:**

అసలు నా ఆరోగ్యం కి బయట తింటుంటే ఇబ్బంది అని తెలిసేలా చేసిన అది పాటించ లేకుంటే ఎన్నో అనుభవాలిచ్చినా సంస్కారాన్ని మార్చి దానిని సంతోషంగా పాటింపచేసారు. శ్రీ సార్ గొప్పదనాన్ని నాకు తెలిపేలా చేసిన, నా చేత సంతోషంగా వారి మాట పాటింప జేయుటకు సార్ ప్రసాదించిన కొన్ని దివ్యానుభావాలు:

Phd లో join అయ్యాక ఆహారం నిర్ణీత సమయంలో తీసుకునే అలవాటు లేక, weekends లో ఏమి చేయాలో తోచక గొలగమూడి వస్తుంటే సార్ నన్ను IIT MADRAS HIGHER AUTHORITIES కు నా heart operation గూర్చి చెప్పి quarters అడగమని చెప్పారు. అలా అడిగితే special case క్రింద consider చేసి quarters ఇప్పించారు. అందువల్ల మా అమ్మగారు నాతో ఉండి వండి పెడుతుండటం, అచ్చట సత్సంగం లభించాయి.

ఇంకా అనారోగ్యం గా ఉన్న ఆ సమయంలో ఒకసారి స్వామి వద్ద exam దగ్గర పడింది నీవే ఎలా స్థిమిత పరుస్తావో అని ప్రార్థించుకొని వచ్చిన వెంటనే చెక్క పని చేయిస్తున్న శ్రీ సార్ "sit quite I will do the needful" అని మూడు సార్లు జరిగే(చెక్క) పనితో(మాటల) సందర్భం లేకుండా నా మనః పరిస్థితిని స్థిమిత పరిచారు. సార్ కు నా ఎగ్జామ్ విషయం కాని, గ్రేడ్ల విషయం కాని, మానసిక పరిస్థితి కాని వాచా నేను చెప్పింది లేదు. వెళ్ళేటప్పుడు ఒకబుద్ది, మనశికాతితమైన సత్సంగం, వారి సన్నిధి, కృపతోనా మనస్సు ఎంతో స్వస్థపరిచి "S" అని పంపించారు. ఎంతో కష్టమైన ఎగ్జామ్స్, top competition లో సైతం, జావ మాత్రమే త్రాగి ఉండే శారిరిక అస్వస్థతలో, చదువుకు సమయం వెచ్చించలేని స్థితిలో వున్నావారను గ్రహించిన మానసిక ప్రశాంతతో మన ఊహానందనంతగా top గ్రేడ్ (S) వచ్చింది. అలా సార్ సర్వజ్ఞులు సర్వ సమర్ధులుగా అప్పటి ఎన్నో సన్నివేశాల్లో నేను వ్యక్తం చేయకుండానే, ఆ బాహ్య ఆరోగ్య పరిస్థితితో సంబంధం లేకుండానే జరిపించడంవల్ల average మార్కుల్లో పాస్ కావటం కష్టమైన ఆ సమయంలో టాప్ మార్కులతోcourse work చేయించారు.

మరోసారి నేను ఇప్పుడు వెళ్లి ఏమి చదవలేనని చెప్పుకుంటే సార్ స్వామికి ప్రదక్షిణలు చేయమన్నారు. మధ్యాహ్నం హారతి అయ్యాక వెళుతూ చేసావా అని అడిగారు. మా అమ్మగారు నేను చేసాననుకొని చేశాడు అంటే సార్ "ఏం చేశాడు అటు, ఇటు తిరుగుతున్నాడు" అన్నారు. నిజానికి నేను ప్రదక్షిణలు చేస్తూ మధ్యలో సార్ కు ఏదో ఏదో చెప్పుకోవాలని సగం దూరం వచ్చి మరల తిడతారని భయమేసి వెనకకు వెళ్లాను. మనం చేసేవి చూసి సరిచేసే సర్వ సాక్షి వారు.

మరోసారి దర్గా స్వామి వారు గొలగమూడి వస్తే స్వామిని దర్శించుకొన్నావా అని నన్నడిగారు. లేదు సార్ అంటే నడు నిన్ను స్వామి దండం పెట్టి కొట్టించాలి అన్నారు. నన్ను దర్గాస్వామి దర్శనానికి తీసుకువెళ్లి స్వామితో సాయికి అనారోగ్యంగా ఉంది అన్నారు. శ్రీ దర్గాస్వామి దండం పెట్టి శిరస్సుపై కొట్టి భగవంతుని శరీరంలో (గుర్తిస్తే) అనారోగ్యం ఉండదు. "ఆలోచనలే అనారోగ్యం అతనికి" అన్నారు. సార్ నన్ను బయటకు తీసుకు వచ్చి ఆలోచనలు తీసేసుకోమంటున్నారు అని చెప్పారు. నా అజ్ఞాన, అహంకారాలకి ప్రతీకలైన ఆలోచనలు పలుచబడి శరణాగతి చేయించుకోవటమే ఈ ఇద్దరి మహాత్ముల ఆంతర్యం(అది ఒక్కటే)అనిపిస్తోంది.

ఒకసారి మద్రాసు లో fashion డ్రసులు వేసుకొని వెడుతున్న ఆడవాళ్ళను చూచి మనస్సులో భూతాలు కనబడ్డాయి అనుకున్నాను. ఆ తరువాత కొద్ది సమయానికి సార్ కు ఫోన్ చేయగానే నేనేమీ చెప్పుకున్నా "ఏం స్వామి భూతాలు కనబడ్డాయా" అన్నారు.

నా (మన) తోడుగా వుండి  ప్రతీ ఆలోచనను గుర్తిస్తున్న సర్వ సాక్షీ సార్ అన్న అనుభవాలు ప్రసాదించి గుర్తించుకో మని నన్ను హెచ్చరిస్తున్నారు.

ఒకసారి నా భవిష్యత్తు గూర్చి నాకు గల భయాన్నింటికీ అభయంగా గొలగమూడిలో ఉందువు అన్న మాటకు ప్రతిగా ఒకటిన్నర సంవత్సరం శ్రీ సార్ సాంగత్యం గొలగమూడిలో లభించిన తరుణంలో కూడా శ్రీ సార్ ప్రేమ, దివ్యానుభవాలు బోధన దక్షత వ్యక్త మయ్యేవి. నేను గురువుగా భావిస్తుండగా కూడా శ్రీ సార్ నేను సాయంత్రం కాలేజీ నుండి వచ్చే సరికి ఆకుకూర ఎంతో పొందికగా వొలిచి నా రూమ్ లో వేసేవారు. ఆ భిక్షే నాకు ఆరోగ్యం ప్రసాదించింది. అప్పటి వరకు ఎన్ని చికిత్సలకు , ప్రయత్నాలకు లొంగని మలబద్దకం లేకుండా  పోయింది. (బయట తినకుండా ఉండే) ఆహార నియమం కూడా సార్ సాంగత్యం వల్ల సంతోషము, క్రమబద్ధము అయింది.

**<u>శ్రీ సార్ వాత్సల్యం, సాధారణత్వం, చేయూత :</u>**


శ్రీ సార్ తో నిద్రించే అవకాశం కోసం ఆరు బయట సార్ మంచం ప్రక్క ఒకరోజు పడుకుంటే మరురోజు కల్లా ఒక మంచం ఎత్తు నిర్మాణం చేయించారు ఆ ప్రేమమయులు. ఎందరో ఆ సమయంలో సార్ కోసం వచ్చి సార్ నే అడిగిన సందర్భాలు ఉన్నాయి. ఇంతటి సాదారణత్వం నరనరాల్లో జీర్ణించుకోవటం సార్ కే చెల్లింది. నా కష్ట సమయాలన్నింటి లో , వ్యామోహంలకు లొంగని ఎన్నో సందర్భాలలో కూడా శ్రీ సార్ పై విశ్వాసం వల్ల మాత్రమే సంతోషంగా బయట పడేలా చేసారు. Phd సమయంలో 100 దాకా (ఒక సమయంలో రోజు కొక)  letter లు వ్రాసి కర్తవ్య నిర్వహణ చేయించటం, ప్రతి శని, ఆది వారాలలో phone లో ఉదయం, సాయంత్రం మాట్లాడి వారి సాంగత్యం ఊరట కలిగించటం. France లో ఒంటరిగా ఉన్నప్పుడు సైతం రోజు మాట్లాడటమే కాక వారు నా తోనే ఉన్నారన్న అనుభవాలిచ్చి నడిపించటం వారికే చెల్లింది. శ్రీ సార్ ఆ సమయం లో ఒక ప్రక్క నుండి దైవంపై ఎరుక కల్గిస్తూ, మరో ప్రక్క సంస్కారాల మార్పు తెచ్చేలా  వ్రాసిన letter మచ్చుకు ఒక్కటి ఈ సంచికలో 3 వ letter గా పొందు పరచటమైనది.

ఫ్రాన్స్ లో ఉండగా క్రొత్త ఇంటికి మారిన ఒకరోజు పూజ చేసుకొని ఎవరైన సరే మహాత్ములు ఈ ఇంటికి రావాలని ప్రార్థిస్తే సార్ ఫోటో అనూహ్యంగా మెయిల్ లో పూజ, ప్రార్థన అవగానే రావటం వారి కృపను సర్వ ప్రేరణత్వాన్ని నాకు గుర్తింప చేస్తుంది.

**<u>సమాధి అనంతరం మార్గ దర్శకత్వం:</u>**

శ్రీ సార్ సమాధి అనంతరం కూడా అదే రీతిన, ఇంకా ప్రస్పుటంగా నడిపిస్తున్నారు అనటానికి ఒక ఉదాహరణ చెప్పి ముగిస్తాను. సమాధి అయిన రోజు కార్యక్రమం అయ్యాక వెళ్ళుతూ train లోసార్ కు ఏదో చేయాలి అని సార్ ఉత్తమ గతుల కోసం అన్న ఒక ఆలోచన వచ్చింది.

ఆ రోజు కలలో సార్ దివ్యంగా భౌతికంగా ఎప్పటి వలె మనందరి తో పని చేయిస్తూ కనిపించారు. శ్రీ సార్ కు ఉత్తమగతి గూర్చి కాదు సార్ ప్రార్థనతో మన కృతజ్ఞతతో మనకు ఉత్తమగతి శ్రేయస్సు గూర్చి అనిపించి చేయాలి అన్న సందేశం అనిపించి, మరు రోజు నుండి 3 పూటల నైవేద్యం పూజ (40 రోజులు అనుకోని)ప్రారంభించాను. ఒక వారం తరువాత ఆఫీస్ పని మీద వేరే ఊరికి వెళ్ళినప్పుడు(శ్రద్ధ మరలి) ఉదయం నివేదన  మర్చిపోయి వెళ్లి పోయాను. మరురోజు రాత్రి సార్ కలలో "ఒప్పుకున్న పని కుణ్ణంగా చేయి లేదా ఒప్పుకోకు" అంటూ దర్శనమిచ్చారు. మనం చేసేది చూస్తూ తప్పులు సవరించటమనే వారి కార్యం నిర్విరామంగా వారి భౌతిక జీవిత పర్యంతం కూడా సదా సాగుతుందని గుర్తింప చేస్తున్నారు.అలాగే మరోరోజు ఏదో విషయమై చర్చ వస్తే సార్ మా ఇంటి పూజ గదిలో "ఈ ఇంటి యజమానిని నేనే" అన్న రీతి కూర్చుని దర్శనమిచ్చారు.

| | | | | |
|---|---|---|---|---|
|  |  |  |  |  |
| శ్రీ షిర్డీ సాయిబాబా | ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్ | శ్రీ సుబ్బరామయ్య గారు | శ్రీ వెంకయ్యస్వామి | శ్రీ దర్గాస్వామి |

ఇట్టి మహనీయుని గూర్చి నా వంటి ఇంద్రియలోలుడు ఏమి గ్రహించగలడు? వారి కృప వల్ల వారి సాంగత్యం, ఆశీస్సులు అనుభవాల రూపంలో letter ల రూపంలో నాలో తెచ్చిన మార్పుల రూపంలో కొంత వారి ప్రసాదం లభించింది. వారి ఆదేశాల మేరకు, సూచనల మేరకు నన్ను మలచమని హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను. నాకు ఎన్నో సంవత్సరములు అత్యద్భుతమైన వారి సాంగత్యం ప్రసాదించి, వారి దివ్య స్థితిని కొంతైనా ఎరుకపరుస్తూ నా అలవాట్లను, ఆరోగ్యాన్ని, ఆలోచనలను సవ్యమార్గంలో పెట్టి మార్గంలో నడిపిస్తూ చక్కటి ఉద్యోగాన్ని, పరిస్థితులను కల్పించిన శ్రీ సార్ కు కృతజ్ఞతగా వారికీ తృప్తి కల్గేలా జీవింప చేయమన్న ప్రార్థనను విన్నవిస్తున్నాను.

\- సాయి

## సార్ లేఖలు

**మహాత్ముల సన్నిధి ఎలా ఉపయోగించాలో, చదువుకునే విద్యార్థి ఏమి చేయాలో సార్ చెపుతున్నారు**

గొలగమూడి
25-03-1999

పూజ్యులైన శ్రీమతి G. లక్ష్మక్క గారికి పె.సుబ్బరామయ్య నమస్కారములు.

మీరు వ్రాసిన లెటరు చేరినది. ఎన్నాళ్ళుగా ఉంటున్నారు? ఈవిధంగానైనా తమరు శ్రీ నాంపల్లి బాబా గారిని దర్శిస్తున్నారు. చాలా సంతోషం. వేసవి సెలవల్లో నైనా శ్రీ స్వామి వారి దర్శనానికి ఒకసారి గొలగమూడికి రండి. శ్రీ సాయి మాస్టర్ నిలయం చూడవచ్చు. శ్రీ మాస్టర్, శ్రీసాయి, శ్రీ స్వామివారి పటాలు పెట్టి అఖండ దీపం ఉంచాము. నిత్యం సాయంత్రం 6:30 నుండి 8:00 వరకు సత్ సంగమం.చాలా కొద్ది మందితో. ఎవ్వరూరాకుంటే ఇద్దరితో. ఎవ్వరిని పిలవటం లేదు.మీలారేపా చరిత్ర చదువుతున్నాము.అది కాగానే శ్రీ సాయి సత్భోధామృతం తర్వాత అవధూతామృతం శ్రీ మాస్టరికి నా మీద ఎంత దయో చూడండి. వారి నిలయాన్ని నిర్మింపుకొని నా కొరకు వాదగ్గరుండి గైడ్ చేస్తున్నారు. కాని నేనే మొద్దుబారి కాలం వృధా చేస్తున్నాను. ఈమధ్య మూడు రోజులు మూడు సందేశాలిచ్చారు

తొలిరోజు - ఇచ్చిన సదవకాశం సద్వినియోగం చేసుకోకుంటే బూడిదై రాలి పోతారు.
రెండవ రోజు - మాయ ఎవ్వరిని తనంతట తానుగా తనను అతిక్రమించనివ్వదు. నీ ప్రత్యేక ప్రయత్నము ద్వారా మాయను అతిక్రమించాలి.
3వ సారి - సద్ గురువును అక్కిం వెంకటస్వామిరెడ్డి లాగా వెంబడిస్తే దైవదర్శనమే గాక భుక్తికి కూడా కొరత లేదు.

వారు నిత్య సత్యులని తన భక్తుల ఎదుట సర్వత్రా సర్వదా ఉన్నారని, పిలిచి పిలవక ముందే పలుకుతానని పై సందేశాల ద్వారా నిరూపించారు. వారిని ఏమీ కోరకుండా నిరంతరం నాకు తోడుగా ఉండి నన్ను మీ ఇష్టమొచ్చినట్లు నడపండి. ఏది ముందుకోరాలో ఏది వెనుక కోరాలో తెలియని బుద్ధిహీనుడను అని మాత్రం ప్రార్థన చేస్తున్నాను.

అక్కయ్యా! ఎంత గొప్పపుణ్యం చేసినామోగానీ మనందరం మాస్టారికి సన్నిహితులయ్యాము. ఇక జన్మకు ఏమీ అక్కర లేదు.
బాబూ! ఏ పనైనా సక్రమంగా చేయాలంటే మన చేతిలోని పనిముట్లు impliment మంచివిగా ఉండాలి. అది ఎంత మంచిదైతే మనం పని అంత చక్కగా చేయగల్గుతాము. ఈ శరీరంతో మనం భగవంతునికి సేవ చేసి తరిస్తాము. ఇంజనీరు తన మేధా సంపత్తితో సేవిస్తే కార్మికుడు తన కండబలంతో సేవిస్తాడు.

ఎక్కువ తక్కువలు లేవు. గనుక నీవు నీ మెదడుకు మేత పెట్టి చక్కని ఇంజనీరువైతే నీ ద్వారా దేశము అనబడు దైవకార్యానికి మంచి సేవ దొరుకుతుంది. గనుక ఇప్పుడు నీవు చేయవలసిన పూజ, ధ్యానం అంతా చదువే. నీవు ధరించబోయే impliment పరికరాన్ని బాగా పదునుపెట్టుకుని చక్కని impliment తయారు చేసుకోవాలి. అది భగవంతుడు మనకు నిర్దేశించిన పని. ఆ పని అత్యంత గొప్పగా నెరవేర్చేటట్లు చేయుమని శ్రీ నాంపల్లి బాబా గారిని ప్రార్థించు. సత్పౌరుడుగా నాకిచ్చిన కార్యాన్ని దేవునకు ఎంతో తృప్తికలిగేటట్లు నెరవేరేటట్లు ఆశీర్వదించమని అడుగు. స్వార్థం నుండి దూరంగా ఉండి ధర్మాన్ని ఆచరిస్తూ లోకంలో పొగడ్తలకు, కీర్తి ప్రతిష్ఠలకు దూరంగా ఉండే నిగ్రహం ప్రసాదించమని అడుగు. అడగడమే గాక సాధ్యమైనంత వరకు నీవైపు నుండి హృదయపూర్వకమైన కృషి చెయ్యి.

నీకు ఏ మాత్రం తీరిక ఉన్నా నాకు తెలిసిన మాష్టారు అనే పుస్తకం మరలా మరలా చదివి శత్రుమిత్రుల ఎడల సమభావం, మానావమానాలలో సమతుల్యంగా ఎలా ఉండాలో బాగా ఆలోచించి మాష్టారి ఆచరణ ఎలా ఉండేదో చూచి నేర్చుకో చేతికి వచ్చిన ప్రతి పైసాను దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చెయ్యి శ్రీ బాబా గారి దగ్గరకు పోయినప్పుడల్లా పై ప్రార్థన చెప్పుకొని నిశ్చలంగా బాబా రూపాన్ని ధ్యానిస్తూ వారి సన్నిధిలో సాధ్యమైనంత సేపు ఉండు. వారి సన్నిధిలో మాటలు మాను అలా చేస్తే వారి సన్నిధి మనకు చక్కగా ఉపయోగపడుతుంది.

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో
పెసల సుబ్బరామయ్య

**<u>జీవిత లక్ష్యం ఎలా ఉండాలో వివరణ :</u>**

Dear Sai !

"ఒక్క చెడ్డ లక్షణం మిగిలి ఉన్నా మిగిలిన అన్నింటినీ ప్రజ్వలింప చేస్తుందని, వాటిని తొలగించుకోవటానికి చేసే ప్రయత్నం దానికి అడుగడుగునా ఆయన ప్రేరణ సహకారం అలా అలా ఇంకా ఉధృతం కావటం మరలా ఎందుకు సాధ్యం కావటం లేదో అర్థం కావటం లేదు" అని వ్రాశావు.

నిత్యం శరీర వ్యాయమం అవసరం. అవసరమంటే పహిల్వానులా కసరత్తు వంటిదని తలచకు. సూర్య నమస్కారాలవంటివి తప్పనిసరిగా ఉండాలి. మాష్టారు చేయలేదు అని చెప్పవద్దు. వారు సాయి యొక్క సమాధిస్థితి పొందక ముందు వ్యాయమం చేశారు. Ph.D. వారికి చక్కగా వివరించే కుశలత లేదు. అవసరం అని మాత్రం గట్టిగా చెప్పగలను. అది అనుభవం నేర్పిన పాఠం.

Job నుండి 6.30 గంటలకు వస్తే తిరిగి 9 గంటల సత్సంగం వరకు గుడి, mess, సరుకులు, ఏదో తిరుగుతూ 2½ గంటలూ పాడుచేసుకోవడమేనా?

మన కళ్ళగుండా, చెవులగుండా, స్పర్శ ద్వారా, శ్వాస ద్వారా ఎంత లౌకికం మనకు చుట్టుకుంటుందో బాగా యోచించు. నిన్ను నీవు సంఘంలోని ఇతరతులతో పోల్చుకుంటే ఇక ఎప్పటికైనా వాళ్ళ లౌకిక స్థాయినుండి బయటపడలేవు. సరుకులు మనిషి ద్వారా తెప్పించుకుని నీ వంట నీవు తిను. సర్వం సమకూడుతుంది. కొత్తరకం Instrument వచ్చింది. అన్నం, కూర రెండు గిన్నెలలోను పెట్టి తగిన నీళ్ళు పోసి switch వేసి వదిలేస్తే ఉడకగానే అదే auto system ప్రకారం ఆరిపోతుంది. మరొక బటన్ on అయి కొద్ది పాటి వేడి ఉండి, మనం ఎప్పుడు తిన్నా వెచ్చగా ఉంటుంది. <u>రుచులు పాకాలుగా తినడం తగదు. శరీరానికి శక్తిగాని, రుచికి తినరాదు. Food విషయం జాగ్రత్త.</u> అప్పుడు మన సాధన ఉధృతమౌతుంది. <u>Practical గా చూడు</u>.

ఇంద్రియాణాంహి చరతా యన్మనోనువిధీయతే
తదస్యహరతి ప్రజ్ఞాం వాయుర్నావ మివాంభసి

అన్నారు గీతలో. ఇంద్రియములలో చరించు మనస్సు యొక్క ప్రజ్ఞ హరింపబడును. ఎలాగు? పడవ యొక్క వేగము గాలి చేత హరింపబడినట్లు.

మామిడి పండు మానేస్తాను, స్వీటు మానేస్తాను అని లోపల చివుక్కుమంటూ వదలటం కాదు. <u>ఆకలికి మందుగా భగవంతుడు ఇచ్చింది ఆయన ప్రసాదంగా తినాలి</u>.

ఆహారానికి హృదయపూర్వకంగా నమస్కరించి ఎన్నో జీవుల కృషి ఫలితంగా సమకూర్చావు. ఆ జీవులన్నీ తమరే. మరి మీకు ఋణపడకుండా ఏమి చేసి ఋణ వెముక్తుడనవ్వాలో అలా నడిపించు అని ఏమి తిన్నా తాగినా ప్రార్థిస్తుండు. దిల్‌కే బాత్‌గా ఉండాలి. దిమాక్ కే బాత్‌గా ఉండరాదు.

సత్సంగం మన ఉన్నతి కొరకే. ఇతరులను బాగుచేసేందుకు కాదు. అనే లోపల ఎరుకతో ఇతరులకు చెప్పడం తప్పుగాదు. ఆయన పంపిన వారికే చెబుతాము.

వ్యామోహాల వల్ల నిర్దిష్టమైన ఆచరణ లేకుండా పోతుంది అన్నావు.

ముందు ఆశయం గట్టిగా నిర్ణయించుకోవాలి. లౌకికంగా లక్షలు గడించి అనుభవించడమా లేక ఆత్మశాంతి, తృప్తి, ఆనందమా మనకు కావలసినది అనేది నిర్ణయించుకొని తక్కిన వ్యామోహాలన్నీ మన మార్గంలోని ముండ్లకంపలని గుర్తించి దూరంగా తొలగించుకుంటూ జాగ్రత్తగా పోవాలి. దానినే వివేకము వైరాగ్యము అన్నారు. వివేక వైరాగ్యాలే వ్యామోహాలను నిర్మూలిస్తాయి. ఇక మార్గమే లేదు. సాయి కృప చూపినా గానీ వివేక వైరాగ్యాలు లేకుంటే ఆ కృపను నిలుపుకోలేము. అందుకే మాష్టారు గారు నీ జోలికి పిల్లి లేకుండా చూసుకో అన్నారు. అంటే మనలోని బలహీనతలను రూపుమాపుకో అన్నారు.

Professor ని motivate చేయడం నా సేవలో భాగమనుకోకు. అది నిష్కామ కర్మ - సాయినే అలా మనచేత చేయిస్తున్నాడు అనుకో. ఎప్పుడూ ఫలితం ఆశించకూడదు. బాబా ఇష్టముంటే త్వరగా అవుతుంది. లేకుంటే మనమెంత ప్రయత్నించినా కాదు. ప్రయత్నం - తీవ్రయత్నం మాత్రమే మన ప్రథమ కర్తవ్యమని సాగుతుండు.


ఉదయ ప్రార్థన పొడవు చేయవద్దు. శ్రీ మాష్టారు వ్రాసిన ప్రార్థన majority of people కొరకు. గట్టి పట్టుతో సాగే వారికి ఒకే మాట చాలు. "నిస్సహాయుడనై నీ పాదముల నాశ్రయించాను. నా సర్వ బాధ్యతలు నీవే ప్రభూ. మాయ నా దరి చేరకుండా మీరే చేయాలి. నా బహిరంతరముల యందున్న మిమ్ములను అనుక్షణం గుర్తించుచూ మీ ఆజ్ఞలు తు.చ. తప్పక పాటించేటట్లు నాకు శక్తి ప్రసాదించు ప్రభూ" అని స్పష్టంగా చెప్పుకో. హృదయ పూర్వకంగా చెప్పు. ఆ ప్రార్థనలో నీ సాధనలో వచ్చే ఇబ్బందులు, లొట్లు అన్నీ వారికి విన్నవించుకో. అది living ప్రార్థన. అంతే గానీ ఉదయ ప్రార్థనంతా sterio type లో చెప్పుకున్నందుకు లాభమేమిటి. Paracetomal, Paracetomal అని ఎన్ని మార్లు అనుకున్నా జ్వరం తగ్గదుకదా?

<u>జీవిత లక్ష్యం</u> ఏర్పరచుకోవడం లో పూర్వ జన్మ సాధన, ఈ జన్మలో పూర్వం చేసిన సాధన బాగా పని చేస్తాయి. సాయి సర్వసమర్థుడు - ఇది తిరుగులేని సత్యం - మనం ఒక్క అడుగువేస్తే వారు పది అడుగులు మన వైపు వస్తారు. ఒక్క అడుగు వేసే హక్కు మనకిచ్చారు. మనం ఎటు అడుగు వేస్తే అటు తాను 10 అడుగులు వేస్తారు. జీవిత లక్ష్యం ఎంచుకునే స్వేచ్ఛ మనకే ఇచ్చారు. జీవిత లక్ష్యం సాధించేందుకు మన జీవిత విధానము సరియైనదిగా ఉండాలి. ఆధ్యాత్మికత, ఆత్మానందం, తృప్తి, శాంతి అనేవి కావాలంటే మొదట మనం బానిసలంగా ఉండకూడదు. 50 వేల రూపాయలు నెలకు జీతం. రాత్రి, పగలూ విధ్యుక్త ధర్మ నిర్వహణలో తలమునకలవడం. ఇలాంటి జీవికి డబ్బు ముఖ్యం, తన స్వేచ్ఛ అమ్ముకున్నాడు అన్నమాట. అందుకే మాష్టారు కలెక్టరు పని బంగారు సంకెళ్ళని బిడిపించుకున్నారు. వచ్చిన ఉద్యోగం వదిలేశారు. మన టైం మనసాధనకుండాలి. మనమీద పెత్తనం చెలాయించేవారు ఉండకూడదు. అన్నానికి చేయిచాచకుండా ఉద్యోగం మాత్రమే కానీ మన Research తోనే ప్రజాక్షేమం ఉందనుకోకూడదు. ఈ Research లు అన్నీ లేనప్పుడు సుఖశాంతులతో ప్రజలు లేరా? Research లు చేసి క్రొత్తక్రొత్తవి కనుక్కొని క్రొత్త జబ్బులొచ్చాయి.

అసలు జీవిత ధ్యేయం - జీవిత లక్ష్యం ఏమిగా ఉండాలంటావు?

నాకు తెలిసినంత వరకూ మనలను ఈ విధంగా పుట్టించి పెంచి పోషించిన భగవంతుడు మనుండి కోరేది ఏమిటి? మన కాలము, మనస్సు మాత్రమే.

మనస్సులో ఆలోచనలు రాకుండా సాధన చేసేందుకే కాలము ఇస్తున్నాము. ఈ సాధనకే మన లక్ష్యం పరిమితమై ఉండాలి. ఈ లక్ష్యం దృష్టిలో పెట్టుకుని job చూసుకోవాలి. Job చేస్తూ వ్యామోహాలకు గురిఅయితే నిచ్చెన మీద నుండి క్రింద పడ్డట్టే. ఎవరో బాటకావు బిచ్చా మారుతీ కార్లలో తిరుగుతూ చాలా turn up చేస్తున్నట్లు కనబడితే అది మంచిదనుకోవటం వ్యామోహము.






ఒక కోనేటిలో ఒక చోట రాయి వేస్తే దాని నుండి పుట్టిన అలలు కోనేరంతా వ్యాపించినట్లు మనం ఒక చోట కూర్చొని ధ్యానం చేస్తే దాని ప్రభావం విశ్వమంతా ఉంటుందంటారు మాష్టారు. T.V. మెకానిజాలు వివరించగల మీకు నేను ఏమి చెప్పగలను?

## <u>ఆయన సర్వ సమర్థుడు - సర్వప్రేరణాధికారి</u>

మనం ఒక్క అడుగు వేయడంలోనే మన ధర్మం ఉంది. ఆ తర్వాత వారు మనలను నడిపిస్తారు. ఆ ఒక్క అడుగు బాబా కోరినట్లు వేస్తామా లేక majority of mass వేసినట్లే వేస్తామా అనేది count అవుతుంది.

జీవిత ధ్యేయం ఏర్పరచుకొనడంలో అహంకారంతో కూడిన కర్తృత్వం ఉంటుందని తలచకూడదు. "బాబానే మనకు సరైన లక్ష్యం (ధ్యేయం) ఏర్పరచమని హృదయపూర్వక ప్రార్థన" చేస్తే సరి.

బాహ్య పరిస్థితులు మనం మలచుకోవడం ఏమిటి? నేను sub inspector పనిలో చేరి బాహ్య పరిస్థితులను ఏమి మలుస్తాను. Nature of job selection లో చూచుకో. నీ మనస్సు, కాలము నీకు సమర్పించేటట్లు చేయుమని బాబా ను ప్రార్థిస్తే అన్నీ ఆయనే చూస్తారు.

డబ్బు నిల్వ చేయడమనేది సాధకుని స్థితి ఏ మెట్టులో ఉంది అనే దాన్ని బట్టి ఉంటుంది. లౌకికులకు ఒక సూత్రం, సాధకులకు ఒక సూత్రం, గృహస్థులకు ఒక సూత్రం, సన్యాసులకు ఒక సూత్రం మనుధర్మశాస్త్రం సంపాదించి చదువు. బాబా మీద ఉండే విశ్వాసాన్ని బట్టి ఎంత దాచి పెట్టాలి అనేది ఉంటుంది. బాబానే చెపుతారు కదా? నాలాంటి వారి సలహా ఎందుకు. సర్వజ్ఞుడైన సాయిని, మాష్టారిని అడగాలి.

సదోపవాసం చేస్తున్నందుకు చాలా సంతోషం.

G

శ్రీ సత్యసాయి గారిని గురించి నీ భావన correct గానే ఉంది. శ్రీ మాష్టారు కూడా అలానే చెప్పేవారు. "నేను సాయిని అనే మాట ఒక్కటి తప్పితే మిగిలిన అన్నింటిలోనూ వారు మనకు మార్గ దర్శకులు" అనేవారు.


శ్రీ స్వామి వారి ఆశీస్సులతో
మీ
పె. సుబ్బరామయ్య.

ఇక్కడ మిలటరీ స్వామి స్వర్గస్థులయ్యారు. సాయినాథుని భక్తులలో మహల్సాపతి, శ్రీ వెంకయ్య స్వామి వారి భక్తులలో పోలిరెడ్డి గారు దేహత్యాగం చేసినట్లు చేశారు. మార్చి 24వ తేది మధ్యాహ్నం తన సొంత Room లో పదిమంది మిత్రుల ఎదుట వారు ధ్యానం చేస్తూ శరీరం వదిలారు. శ్రీ స్వామి వారి కోసం వారు గొలగమూడిలో ఉండేవారు. Latrine, బాత్ రూము లేదు. ఇంటి గోడలు 4 అడుగులు ఎత్తు. ఈ కష్టాలన్నీ సంతోషంగా భరించారు గనుకనే వారికి ఉత్తమంగా శరీరం త్యజించే భాగ్యం కల్గింది.

పె. సుబ్బరామయ్య.



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు




శ్రీ వెంకయ్యస్వామి




శ్రీ దర్గాస్వామి

**గురువు దైవం పట్ల కృతజ్ఞాత ఎలా నిలుపుకోవాలో, కృతజ్ఞతతో ఏమి చేయాలో భోదిస్తున్న letter:**



Dear Sai!, om

మన గురువు ఎడల కృతజ్ఞతా భావంతో మన
మనసు నిండి పోవాలి. నీకెన్ని విధాల సహా
యం చేశారో ఆలోచించు. బెంగుళూరు లో
పడిపోయినప్పుడు - నీకు తెలియకుండానే గొలగమూ
డి వచ్చావు. ఆ దివ్య పురుష సన్నిధిలో ఏ మందూ
లేకుండా బాగయింది. ఉద్యోగం ఇమ్మీడియట్ [illegible]
[illegible] [illegible] తగ్గింది. ప్రస్తుతం నీవు
మరలా I.I.T. లో Admit అయినావు.
Admit చేయించారు. Quarter ఇప్పించారు.
Madras I.I.T లో సీటు ఇచ్చారు - ఇప్పించారు
[illegible] నీవు సాయి దగ్గర ఉండాలని [illegible]



చేశారు. నియమ
పాలన మనకు మనం
సాధించాలి. గాని శ్రీ
సాయి వారికి దూరమైన
[illegible] వేళ [illegible]
[illegible]. ఎక్కువై
న తిండి వారిని సాయి
కి దూరం చేసింది.
మితాహారం పాటిస్తే
[illegible] సరిపడ
తాయి. 1నెల పాటించి
చూడు. వె. సు.


POST CARD पोस्ट कार्ड
प्र.मु./SPP/HYD – 2005

PHILATELY: KING OF HOBBIES
Collect Postage Stamps
CONTACT
Nearest Philatelic Bureau

50
भारत INDIA
ROCK CUT RATHAS, MAHABALIPURAM

R.K. Sai Subrahmanyam
Q.NO. Z.14
I.I.T. Campus
Madras avenue
पिन PIN 6 0 0 0 3 6
(इस लाइन के नीचे न तो लिखें और न ही मुद्रित करें Do not write or print below this line)
Chennai


శ్రీ షిర్డీ సాయిబాబా


ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**ఓం**

**రమణస్థాస్ పత్రిక నుండి:**

**శ్రీ రమణ చరమోపదేశం శ్రీదేవ రాజ మొదలియార్**

“నా శయ్యరేన్, ఇల్లే,

నీ“సరెండర్”

పణ్ణివట్టు సుమ్మా ఇరుక్క

వేండియదు దానే”

**తాత్పర్యము:** నేను చేస్తాను, చెయ్యను. ఇది నీకు సంబంధించినది కాదు. నీవు చేయవలసినదల్లా “శరణాగతి” – ఇది అని అది అని తలచకుండా మౌనంగా ఉండటమే”.

భగవాన్ దేహారోగ్యం బాగుండలేదని విని 1947 ఏప్రియల్ లో ఆశ్రమానికి వచ్చాను అప్పుడు నాకు భగవాన్ పరిపూర్ణ శరణాగతి మార్గాన్ని ఉపదేశించారు. అదే భగవాన్ నుండి అందిన చరమోపదేశం! అందుచేత అది నాకు అత్యంత విలువైనది. నాకే కాదు, భక్తులందరూ హృదయంలో భద్రపరచు కోవలసిన దివ్యోపదేశమది!

అప్పుడు నేను మానసికంగా బాగా కృంగి పోయాను. ఇక భగవాన్ దేహం ఎట్లాగూ ఎక్కువ కాలం నిలువదు. భగవాన్నాకు చేయవలసిన సహాయాన్ని చేయటం లేదు . నా పాటుకు నన్ను వదిలిపేసారు.

“వీడెన్నటికీ బాగుపడే రకం కాదు” అని తలచి విసుగు చెంది వుంటారు. భగవానే నన్ను వదిలేస్తే ఇక నాకు ఎవరు దిక్కు ? ఎవరు రక్షకుడు ? ఈ మానసిక స్థితిలో మే 17 న సాయంత్రం 3 గంటలకు నేను భగవాన్ ని సమీపించి “భగవాన్, నా మనోస్థితి అంతా మీ పాదాలముందు వెళ్ళబోసుకోవాలని ఉంది. అది నా మాటల్లో వెల్లడించలేను. అందుచేత శివ ప్రకాశం పిళ్ళైతమపై మూడు పాటలు పాడతాను, అవి నా మనోస్థితి ని చక్కగా వెల్లడిస్తాయి కనుక భగవాన్దయతో శ్రద్ధ గా వినాలని ప్రార్థిస్తున్నాను” అని అన్నాను.

ఆ మూడు పాటలు పాడాను. ఆ పాటల సారాంశం ఇది.

***“భగవాన్ మీరిట్లా బోధించారు –***

“మనుష్యులు శతకోటి ప్లానులు వేస్తూ వుంటారు అవి స్వయంగా ఫలించవు . దేవుని అనుగ్రహం చేతనే ఫలిస్తాయి . కనుక ఉత్తమ భక్తుడు అసలు ప్లానులు వేయడు” అని

ఈ మహార్థం నా హృదయగతం కాలేదు . తిరుగుబోతైన నా మనస్సును అదుపు చేయలేకపోతున్నాను.“ఓ భగవాన్! అసాధారణమైన ఓ మహా గురూ, నీవు బోధించిన మహోన్నతమైన మార్గాన్ని అనుసరించలేక పోతున్నాను. ఈ ప్రపంచ సంబంధమైన

పాశాలను కోసి వేయలేకపోతున్నాను. ఈలాలసత నుండి నేను విదివడలేక పోతున్నాను. నశించే ఈదేహం నేనుకాదని మానసికంగా నేను గుర్తించేట్టు చేయగలిగారు మీరు . కాని ఈ సత్యం దర్శనం అయ్యేట్టు అనుగ్రహించలేదు! మీరు.

కరుణాపూర్ణుడైన గురువు దాసుని దోషాలను చపల చిత్తాన్ని తుడిచివేసి అతన్ని సత్యంలో స్థిరపరుస్తాడు. ఇంతేగాని చక్కదిద్దడానికి వీల్లేని మూర్ఖుడని తలచి అతని పాతుకు అతణ్ణి వదిలి వేయడు".

"భగవాన్! గురుదేవుడా! నీవు ఇట్లాగ ఉపేక్ష చేస్తుంటే , ఈ దీనుడు చిత్తం వచ్చిన రీతిలో పరుగెత్తుతాడు . ఇది న్యాయమా? నేను ఎట్లా రక్షించబడతాను? ఇక రక్షకుడెవరు? నేను దుర్బలుణ్ణి. అందుచేత నన్ను నేను నిగ్రహించుకోలేక పోతున్నాను .

ఓ ప్రభూ, గురుదేవుడా! నన్ను ఉద్ధరించవా ? ఈ జన్మలోకాని , వచ్చే జన్మలో కాని నీవు తప్ప నాకు గతెవ్వరు? సహాయకులెవ్వరు? నన్ను ఏమి చేయదలచుకొన్నావు? నీ నిజమైన వినోదం ఏమిటి ? ఇట్లా హింస పడుతుంటే చూడటమా ? లేక నన్ను రక్షించటమా? ఇది నాకు చాలా క్రూరమైన క్రీడ గా కనపడుతోంది . ఓ నా గురుమూర్తీ ఇది నీకు న్యాయం కాదు"

ఇట్లా నా ఆవేదనాగ్ని తో నిండిన నా ప్రార్ధన ముగిసింది. భగవాన్ గంభీరులై రెండు మూడు నిముషాలు ఉండి , అవధి లేని అనుగ్రహంతో ఇట్లా అనుగ్రహించారు.

**"నాన్నయ్యరేన్ , ఇల్లే నీ "సరెండర్" పణ్ణిపట్టు సుమ్మా**

**ఇరుక్కవేండియమ నానే"**


**దీనికి తెలుగు తాత్పర్యము :**

***<u>నేను చేస్తాను,చెయ్యను . ఇది నీకు సంబంధించినది కాదు . నీవు చేయవలసినదల్లా, శరణాగతి. ఇది, అది అని తలచకుండా మౌనంగా ఉండటమే!</u>***

భగవాన్ తమిళం లో చెప్పినప్పుడు "సరెండర్" అనే ఆంగ్లపదం ఉద్గతమైంది . ఇది ఒక విశేషం ! ఇంతే కాకుండా మరో ముఖ్యవిషయమేమంటే భగవాన్ తమను "నేను" అంటూ ఉత్తమ పురుషలో పేర్కొని కర్తవ్యాన్ని తమపై నిలుపు కోవటం. ఇంతకంటే అభయం ఏమి కావాలి ? ఇంతకంటే మరే విధంగా అభయం తెలియజేయగలరు?ఇట్లా భగవాన్ ఉన్నతోన్నతమైన శరణాగత మార్గాన్ని ప్రభోదించి భక్తులకు అభయం ఇచ్చారు .

నేను ఎప్పుడూ సహజంగా శరణాగతి మార్గాన్ని అనుసరించే వాన్ని. నా బాధ్యతలను భారాలను భగవాన్ పై వుంచి సర్వమూ ఆయనకే వదలి నా శక్తి అనుమతించినంత వరకు శరణాగతి చెందటమే చేతనౌను.ఇప్పుడు భగవాన్ తమ మహా సమాధి ముందుగూడాఈ మార్గాన్నే నాకు అనుగ్రహించారు . శరణాగతి ని ఇట్లు చెప్పుకోవచ్చు .


శ్రీ షిర్డీ సాయిబాబా


ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

***"<u>నీవు చేయవలసినదల్లా శరణాగతి చెందటమే! సకలమూ నాకు వదులు. నిజంగా పరిపూర్ణ శరణాగతి చెందినవానికి గురువు – "ఇది చేయలేదు , అది చేయలేదని ఫిర్యాదు చేయటానికి అవకాశం లేదు".</u>***

నిజానికి శరణాగతి అనేది సరికొత్త మార్గం కాదు. అనుశ్రుతంగా వస్తున్నదే. కాని ఇప్పుడు ప్రత్యేక పరిస్థితుల్లో భగవాన్ నాకు భోదించడం మహాభాగ్యమని భావిస్తున్నాను .

భగవాన్ ఇట్లా కావాలనే అనుగ్రహించారు . ఇది యాదృచ్చికం కాదని గాఢంగా నమ్ముతున్నాను. ఈ భోధామృతం నాకు గొప్ప శాంతిని , స్థిమితాన్ని ఇచ్చింది. ఏది ఎట్లా జరుగుతున్నా , భగవాన్ నావంకే చూస్తున్నారు. సందేహం లేదు .భగవాన్ వంక చూడటం లేదని నా కొరకు –"ఇది చేయలేదు, అది చేయటం లేదు అని తలచటం వెర్రితనం .

జగద్రక్షకుడైన భగవాన్ సర్వదా కాపాడుతూనే వున్నా , ఈ అభయాన్ని అనేక సార్లు భగవాన్ చూపునుండి , మాటలనుండి అంతేకాక నిజజీవితంలో అనుభవపూర్వకంగా కూడా గ్రహించాను . జగదీశ్వరుడైన శ్రీ రమణదేవునకు శరణాగతి చెందుదము గాక!


అమ్మా! మనం ఏమీ చేయలేము – చేయకుండా ఉండలేము . ఆ మహనీయుడు ఎలా ఆడిస్తే అలా ఆడవలసిందే . సర్వస్య శరణాగతి చేసి కుర్చోవలసిందే . వారెలా అడమంటే అలా ఆడవాలసిందే . మనం తప్పులు చేసి బాధలు తెచ్చుకుంటూ ఉంటే ఆ మహనీయుడు చూస్తూ ఊరుకుంటాడా? అందరి విషయం వేరు , మన విషయం వేరు .నిశ్చింతగా ఉండట మొక్కటే మనం చేయవలసింది. అంతామంచిగా ఉండాలని ఆశించు చున్నా .

**<u>ఉదాసీనో గతవ్యధః సర్వారంభ పరిత్యాగీ మయోద్భక్త స్సమే ప్రియః</u>**

గతాన్ని గూర్చి చింతించక , భవిష్యత్తుని గూర్చి ప్లాన్లు వేయక, live in the present లోఉన్నవాళ్ళేనాకు మంచి భక్తులు. ఇదిగీతా వాక్యము . శ్రీ మాస్టారి మాట . నిశ్చింతగా ఉండండి.

శ్రీ స్వామి వారు ఆశీస్సులు సదా మిమ్ము రక్షించాలని ప్రార్ధిస్తూ
మీ
పె.సుబ్బరామయ్య
1-8-05 .


శ్రీ షిర్డీ సాయిబాబా


ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

om

గొలగమూడి,

2-8-05.

Dear Sai ! నిన్న శరణాగతి ని గూర్చి శ్రీ రమణ మహర్షి గారి వాక్యం వ్రాసాను. ఇందులో శ్రీ మాధవదాసు గారి ఆచరణ ఎంత గొప్పగా ఉందో గమనించాలి . శ్రీ మాధవదాసు గారు మరియు వారి గురువుగారు యమునా నదీ తీరాన ఘోరారణ్యములో పోతున్నారు .గురువుగారు నడవలేనప్పుడు శ్రీ మాధవదాసు గారు వారిని తన భుజాన ఎత్తుకొని నడచిపోతున్నాడు. ఒకచోట గురువుగారు తనకు దాహము అధికముగా ఉన్నదనియు తనను ఒక చెట్టు నీడన దించి , త్రాగేందుకు నీరు తెమ్మని మాధవదాసును అడుగుతాడు . అప్పుడు మాధవదాసు గారి స్థానంలో నేనే ఉంటే – ఓ గురువుగారూ, ఈ ఘోరారణ్యం లో నీరెక్కడుందో తెలియదు . నా కాళ్ళకు చెప్పులు లేవు , గనుక దయచేసి కొంతసేపు ఓపిక పట్టండి , ప్రక్క గ్రామానికి చేరి త్రాగుదాము . నా పైన ఎక్కండి , మోసుకుపోతాను అని సలహా ఇచ్చేవాడిని. కాని మాధవదాసు గురువుగారి మాటకు ఎదురుచెప్పని ఉత్తమ శిష్యుడు . వెంటనే చెంబు తీసుకుని నీటికొరకు ఆ ఘోరారణ్యమున వెదుకుతూ వెళుతాడు. నీటి కొరకు వెతికి వెతికి వేసారి దారి తప్పి చాలా తీవ్రంగా బాధపడుతున్నాడు. అలాంటప్పుడు ***తన గురువుగారే హంసల రూపంలో ఆకాశమున వచ్చి మాధవదాసుకు ఎండ తగలకుండా గొడుగువలె ఆ హంసలు నీడనిచ్చి నీరు చూపుతాయి . హంసలు మనుష్య భాషను అర్థముచేసుకుని మనుష్య భాషలో మాట్లాడుతాయి . ఇదంతా మాధవదాసు గురువు మాటకు ఎదురు చెప్పకుండా నీటికొరకు ప్రయత్నము కాదు తీవ్రాతి తీవ్ర ప్రయత్నము చేసినందున జరిగింది. అలాంటి ప్రయత్నమే చేయకుంటే కథ అడ్డము తిరిగి వుండేదే***. ఈ కథను చదివి వినిపించుకోవడం ద్వారా శ్రీ వెంకయ్యస్వామి వారు శిష్యుడంటే ఎలా ప్రవర్తించాలనే దాన్ని బోధిస్తున్నారు . ఈ బోధను జన్మసంస్కారము గల రోసిరెడ్డి ఆచరించి చూపారు .


తనకు కళ్ళు కనపడని చివరి దశలో కూడా ఆహారము తీసుకొననందున బలహీనంగా, చాలా బలహీన దశలో కూడా శ్రీ స్వామి వారి ఆజ్ఞమేరకు నిత్యం భిక్ష చేయడమనే కార్యం నెరవేర్చాలనే తీవ్ర ప్రయత్నం చేసాడు. గనుకనే భిక్ష సమయానికి స్వల్పంగా చూపు వచ్చి కొండంత బలం వచ్చేది . భిక్ష నుంచి ఆశ్రమం చేరగానే చూపు పోయి బలం పోయి పడుకునేవాడు . అదే గురు మహిమ . గనుక గురువుగారి ఆజ్ఞను పాటించే తీవ్రాతి తీవ్ర ప్రయత్నం చేయడమే మన కర్తవ్యం. మిగిలినదంతా వారి దయ .

శ్రీ స్వామివారి కృప సదా మీకుండాలని ప్రార్థిస్తూ ,

మీ,

పె. సుబ్బరామయ్య


శ్రీ షిర్డీ సాయిబాబా


ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## సంపాదకీయం : సాధన - శరణాగతి

శ్రీ భరద్వాజ మాష్టారు పరిప్రశ్న లో **"సద్గురువు ను శరణు పొందిన వారిని కర్మ ఏమీ చేయ లేదా " అన్న ప్రశ్నకు సమాధానంగా "మనలోనూ, అంతటా నిండి ఉన్న, ఒక పరమాత్మ తత్వమే మన మాశ్రయించిన గురువు అని గుర్తించి మన అభిప్రాయాలకు, ఇష్టాయిష్టాలకు తావీయక, సద్గురువు బోధించిన రీతి కర్మణా మనసా వాచా అనుక్షణము ఏమారక జీవించడం, అందులో వచ్చిన కష్ట నిష్టూరాలను మన ప్రగతికి అవసరమైన అనుపానాలుగా, ఔషధాలుగా సద్గురువే ప్రసాదించారని గుర్తుంచుకుని నడచు కోవటమే శరణు పొందటం"** అని వివరిస్తారు.

శ్రీ సార్ జీవిత సంఘటనలు ఆచరణ దానికి సజీవ ఉదాహరణగా నిలుస్తుంది.

1. శ్రీ సార్ శ్రీ వెంకయ్యస్వామి వారిని విశ్వసించి, ఆశ్రయించుటకు శ్రీ మాస్టారి సూచననుసరించి వెళ్లారు. స్వామి దగ్గర సార్ తన మనస్సులో అనుకున్నవి నిర్ణీత సమయంలో జరగాలని భావించారు. శ్రీ స్వామి సార్ భావనను అనుసరించి స్వామిని తాక నివ్వటం, సార్ తెచ్చిన శెనగలు బెల్లం ఆరగించటంతో స్వామి తన లోనూ, అంతటా ఉన్నారన్న విశ్వాసం కలిగిన సార్ అప్పటి నుండీ తన ఇష్టాయిష్టాలకు, అభిప్రాయాలకు తావివ్వక శ్రీ భరద్వాజ మాష్టారి సూచననుసరించి సాధ్యమైన సమయం స్వామి సన్నిధిలో గడిపేవారు. శ్రీ స్వామి భౌతికంగా లభ్యం కానీ సమయంలో కర్మణా, వాచా సత్సంగము, చిదుగు పుల్లలు ఏరి ఉంచి స్వామి ధునికి సమర్పించేవారు. మానసిక సేవగా నిరంతర స్మరణ, ముఖ్యంగా ఆ సేవలు చేసేటప్పుడు మ ఆలోచన వస్తే వెనక్కు నడిచి మరలా స్మరణతో చేయాలనే పట్టుదలతో చేసేవారు. శ్రీ సార్ కు ఆయాసం వల్ల ఎంతో అనారోగ్యం వచ్చినా, స్వామి వద్దకు వేళ కాని వేళ వెళ్ళుటకు ఇంట్లో వాళ్ళు భయంతో వద్దని చెప్పినా స్వామి సన్నిధిని వదులుకోలేదు. స్కూలులో హెడ్ మాస్టర్, టీచర్ లు అక్కరలేని మాటలు వినకుండా ఏకాంతంగా (స్వామి స్మరణతో) గడిపేవారు. వారు విమర్శించినా, పని ఎక్కువ అప్ప చెప్పినా సార్ ఏమాత్రం చలించలేదు. ఇవన్నీ శ్రీ సార్ మానసిక ఉన్నతికి అనుపానాలుగా వాడుకున్నారు. కనుకనే తీవ్ర అనారోగ్యంతో ఉండగా ఇంట్లో వాళ్ళకు ఊరట కలిగించాలని శ్రీ స్వామి సన్నిధికి వెళ్ళినది శ్రీ స్వామి అద్భుత కృపను అనుభవింప చేసేలా చేసింది. సార్ స్వామి దగ్గరకి వెళ్ళిన వెంటనే ఆయాసం తగ్గి పోయేది. సార్ కి ఆశ్చర్యం అనిపించి ఇదంతా స్వామి వలన కాదా అని 15 రోజుల పాటు ఆయాసం ఉన్నవారికి పడని ఆహార పదార్థాలు తినేవారు. అయినా స్వామి సన్నిధికి రాగానే ఎంతటి ఆయాసం అయినా పోయి హాయిగా నిద్రపోయేవారు. స్వామి ఆ విధంగా తమ సాంగత్యం, శక్తి విలువ తెలిపారు. అంతేగాక కఠోర నియమ పాలన చేసేందుకు మరింత ఆదేశము, శక్తి ఇచ్చారు. **"బాబాను విశ్వసించటం అంటే సదా ఆయన స్మరణలో ఉంటూ ఏ ఆలోచన, అభిప్రాయమూ, ఇష్టం లేకుండా సంపూర్ణంగా ఏది మంచిదో అది చేయిస్తారని నమ్మి ఉండటం" అని మాస్టారు ధ్యానయోగ సర్వస్వంలో చెప్పినదాని వివరణే శ్రీ సార్ రచించిన ఎన్నో అనుభవాలు.**
2. **సార్ చేయ వలిసిన నియమపాలన స్వామి కలలోనూ, వాచా (భౌతికంగా) చెప్పటమే గాక దానిలోని సవరణలకు అవసరమైన పరిస్థితులు, సందర్భాలు కల్పించి చేయించారు.**
   **ఉదాహరణకు i) చమురు లేకుండా కాల్చు అన్న దానికి bakeryలో బ్రెడ్, రస్కులు మొ||వి తయారీలో నూనె పోయటం స్వామి కృప వలన చూడటం జరిగింది.**
   **ii) నీ అన్నం నీవు తిను అన్న స్వామి మాట ఒకసారి తప్పినందుకు మూడు నెలలు ఆయాసం వచ్చింది. స్వామే ప్రేరణ పెట్టి సార్ చేత చీట్లు పెట్టించి, ఆ చీట్లను అమ్మగారి చేత తీయించి సార్ అన్నం సారే వండుకునేట్లు చేసారు.**
   **iii) బిడ్డల బాధ్యత వహించటం: సార్ కి తన మిత్రుడు నెల్లూరు లో కనపడి బ్యాంకు ఉద్యోగానికి దరఖాస్తులు ఇస్తున్నారని చెప్పటం వలన తమ కూతురు సుమతక్క కోసం చివరి రోజున అప్లై చెయగలగటం, చాల చిత్రంగా ఇంటర్వ్యూ లెటర్ రిజిస్టర్ పోస్ట్ లో వచ్చినా పోస్ట్ మాస్ ఇంటర్వ్యూ ముందర రోజున ఇచ్చారు. అ తర్వాత రోజు స్ట్రైక్ అయ్యినా సార్ ముందర రోజే తిరుపతి ఇంటర్వ్యూ కి వెళ్లటం, ఉద్యోగం రావటం జరిగింది. శేషయ్య ఆరోగ్యం కోసం మాస్టారిని స్వామిని అడిగేలా చేసి బాధ్యత వహించటం**
3. **ఆర్థిక పరిస్తితి మెరుగు పరచటం : సార్ చే హెడ్ మాస్టర్ టెస్ట్ పరీక్ష రాయించి పాస్ చేయించటం వల్ల సార్ కి కొంచెం ఎక్కువ పెన్షన్ వచ్చేటట్లు చేసారు. సార్ తమ ఇంటి పునాది వేయకుండానే పెద్ద బండ పడేటట్లు చేసి ఆ రోజుల్లోనే లక్ష మిగిలేలా అనుగ్రహించారు.**

4. **ఆధ్యాత్మిక, మానసిక తృప్తి నివ్వటం : గొలగమూడిలో ఉంచి మిద్దె కట్టించటం, స్వామి సన్నిధి ప్రసాదించటం, పూజ ఎన్నో ఏళ్ళు చేయించుకోవటం. నిష్కామ కర్మ చేయించటం, సత్సంగం ప్రసాదించటం ఇలా ఎన్నో "శ్రీ మాస్టర్ సాయి లీలామృతములో స్థిరమైన శరణాగతి సద్గురు సేవా సాంగత్యం సేవా వలన మాత్రమే కుదురుతుం"ది అన్నట్లు శ్రీ సార్ కు స్వామి వీటిని ప్రసాదించారు.**

**అలానే మాస్టారు పై చెప్పిన శరణాగతి కుదరటానికి గల అడ్డంకులలో ముఖ్యంగా "మన లోని బలహీనతలు, సాటి వారిపై భావాలు" అనీ, "అన్య చింతలు, శంకలు కలిగి శరణాగతిలో ఉండనివ్వ" వని అంటారు. కానీ శ్రీ సార్ స్వామి సాంగత్యంలో వీనిని ఎలా అధిగమించి సంపూర్ణ శరణాగతి సాధించారో గుర్తించవచ్చు.**

1. **శ్రీ స్వామి ఆదేశాలను పాటించటంలో, నియమపాలనలో వచ్చే ఒడుదుడుకులను వెంటనే గుర్తించటం. సార్ వివరించిన శకునాలు కానీ, తన స్నేహితుడి వద్ద అన్నం తినేటప్పుడు కన్ను ఎర్రపడటం ఇక్కడ గుర్తించవచ్చు.**
2. **వాటికీ గుర్తుగా సార్ కి కలిగిన అనారోగ్యానికి స్వామినే తప్పు తెలుపమని అడగితే స్వామి "చిన్న తప్పు అయినా పెద్ద తప్పే" అని చెప్పటం. మూడు నెలల ఆయాసం అప్పుడు "నీ అన్నం నీవు తిను అన్న ఆత్మప్రేరణ", లేత బీన్సు కాయల కూర ఎక్కువ తిన్నప్పటి ఆయాసానికి "చాపల్యాలు నసించానిదే ఎన్ని జన్మలైనా అంతే" సందేశం ఇలా ఎన్నో!**
3. **ఇతరులను విమర్శించినప్పుడు ఉదయం పూట అలారమ్ మ్రోగకుండా చేస్తే గుర్తించటం. పని చేసి Getup బాగు లేకుండా వెళుతుంటే స్వామి ఆచరణతో సరి చేసుకోవటం, ఆరతి సమయంలో అలోచనలు గుర్తించి చెబుతూ అహంకార నిర్మూలనకు కృషి, పూజ సమయంలో సమాధి మందిరంలో అన్య విషయాలు వినటం పట్ల నిర్లిప్తత ఇలా ఎన్నో!**


**మాస్టర్ పరిప్రశ్నలో చెప్పినట్లు "ఇలాంటి లక్ష్యం కోసం జీవితాన్ని దీక్షగా కొనసాగించే వారి (జీవిత సంఘటనలు) పూర్వ కర్మ ఫలితాలు, సంస్కారాలు తాము ఉన్నతి చెందటానికి అధిరోహించాల్సిన సోపానాలు అవుతాయి" అన్నది సార్ పట్ల అక్షరాలా నిజం అవ్వటం మనం గమనించవచ్చు.**

1. **శ్రీ సార్ నియమ పాలనకు కట్టుబడి తమ అన్నం తాము తినటం, ఉప్పు, పులుపు, కారం, నూనె తినకున్డటం ఎట్టి ఆరోగ్య ఇబ్బందులకు (చివరి వరకు) ఇవ్వక పైగా వాటిని పాటింప చేసే సౌలభ్యంలో సంపూర్ణ స్వామి సన్నిధి, గొలగమూడి నివాసం లభించటం సంపూర్ణ స్వామి సన్నిధి, గొలగమూడి నివాసం లభించటం.**
2. కష్ట తరమైన "కోనేరు  దాటవద్దన్న" ఆదేశాలను సైతం పాటించ పూనుకున్నందున కాలు విరిగినప్పుడు స్వామే కట్టు కట్టె పుత్తూరు డాక్టర్ ను పిలవకనే రప్పించటం. చేయి విరిగినా ఎట్టి చికిత్సా లేక నే బాగావటం, సార్ తరచు చెప్పేట్లు గొలగమూడి వచ్చిన తరువాత (చివరి రోజుల) వరకు 20-30 సం || కొద్ది సార్లు కూడా ఆసుపత్రి పాలు కానక్కర లేక స్వామి సేవలో సంతోషంగా గడప గలగటం.
3. స్వామి, స్వామి సేవకుల  (రోసి రెడ్డి, వక్కమ్మ, ఆదిన్నారాయణ గారు మొ || ) సాంగత్యం బాగా లభించి ఎన్నో సార్ సంస్కారాలను మార్చుకోగల్గటం మొ||

ఇలా శరణాగతి చెందిన వారికి "వున్న దానితో అసంతృప్తి లేని దాని కోసం తపన" నశిస్తుంది అనటానికి ఉదాహరణ సార్ జీవితమే. సార్ ను ఏ విషయంలోగాని 20-30 సం || అతి దగ్గరగా మసలు కున్న ఎవ్వరూ అసంతృప్తి గా చూడక పోవటం విచిత్రం. అల్లానే తలపెట్టిన కార్యం జరగకున్నా, ఇతరులు విమర్శించినా స్వామి సేవగా చేయ గలగటం కూడా చూడవచ్చు. ఎంత కష్ట పరిస్థితిలోనైనా ధర్మాన్ని, నియమాన్ని సడలని సార్ ఆచరణ, నిరంతర స్మరణమై సార్ ప్రయత్నం, నిత్య తృప్తి (తక్కువ జీతం, బాహ్యం గా అతి సామాన్య గృహస్థ జీవనం, ఆకు కురే భోజనం, వసతులు పెద్దగా లేని ప్రదేశం లో నివాసం etc. వున్నా ). ధ్యాన యోగ సర్వస్వం లోని శ్రీ మాస్టారి మాట "**ఎప్పుడూ నా యందే మనస్సు నిలిపి, దొరికిన దానితో తృప్తి పది ఎవరు ధర్మాన్ని ఆచరిస్తారు వారి రక్షణ భారం సంపూర్ణంగా నేనే వహిస్తాను**" అన్న దానికి సార్థక వివరణ గా సార్ జీవితం ప్రతిబింబిస్తుంది. అంతగా సంపూర్ణ శరణాగతి చెందిన సార్ ద్వారా శ్రీ స్వామి చేసిన కార్యం, ప్రసాదించిన దివ్యస్థితి ఎంత ఉన్నతమూ శ్రీ సార్ తొ పరిచయం కల ఎందరో దివ్యనుభావాలు తెలుపుతున్నాయి. ముందు అనుభవం లో చూసి నట్లు సాయి చే దీక్ష



శ్రీ షిర్డీ సాయిబాబా



ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

చేయించి స్వామి సార్ రూపంలో సందేశం ఇవ్వటం, ఎందరికో వారి దివ్యను భావాలను సార్ కు చెప్పమని స్వామి కలలో ఆదేశించి మరి సార్ చే (నియమానుసారంగా) గొలగమూడి కుడా కదలనక్కర లేకనే లీలా సేకరణ చేయ విలు కల్పించటం, ఎందరికో మరోచోట భౌతిక దర్శనం సైతం ఇవ్వగల దివ్య స్థితి, ఎందరికో తల్లి దండ్రి గురువు దైవం సైతం అయి ఆధారం అవ్వ గల స్థితి లో వుండటం సర్వస్య శరణాగతి చెందినవారు గురువులో ఎలా మమైకం అవుతారో తెలుపుతుంది. మనను కూడా ఆ రీతి సంపూర్ణంగా శరణాగతి దిశలో నడిపించమని సార్ ను హృదయ పూర్వ కంగా ప్రార్థిద్దాము.

| | | |
|---|---|---|
| 1 | అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) | 40 రూ॥ |
| 2 | అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English | 30 రూ॥ |
| 3 | అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil | 50 రూ॥ |
| 4 | అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు | 15 రూ॥ |
| 5 | శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు | 15 రూ॥ |
| 6 | భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small) | 5 రూ॥ |
| 7 | శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) | 5 రూ॥ |
| 8 | గురుస్తుతి | 7 రూ॥ |
| 9 | చూచి నేర్చుకో | 8 రూ॥ |
| 10 | శ్రీ మాస్టారుగారి బోధామృతం (నాకు తెలిసిన మాస్టారు(1,2భాగములు)-శ్రీ మాస్టారి మంచిమాట) | 40 రూ॥ |
| 11 | శ్రీ ధునివాలాదాదా చరిత్ర | 15 రూ॥ |
| 12 | శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము | 12 రూ॥ |
| 13 | శ్రీ బాష్లె రంగప్పబాబుగారి దివ్యచరితము | 8 రూ॥ |
| 14 | శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర | 4 రూ॥ |
| 15 | శ్రీ పూండీ స్వామి వారి దివ్యచరిత్ర | 15 రూ॥ |
| 16 | శ్రీ యంత్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర | 5 రూ॥ |
| 17 | శ్రీ నరోపా గారి జీవిత చరిత్ర | 2 రూ॥ |
| 18 | వార్తాలాపము | 150 రూ॥ |
| 19 | దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) | 30 రూ॥ |
| 20 | శ్రీ నాంపల్లిబాబా గారి దివ్యలీలలు | 7 రూ॥ |
| 21 | శ్రీ వెంకయ్యస్వామి ఆరతులు | 5 రూ॥ |
| 22. | శ్రీ శ్రీ శ్రీ పల్ల మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు | 4 రూ॥ |

1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నిజ్జి సత్యాలు
4. నమ్మినవారికి సొమ్ము - నమ్మకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మౌనబోధ
15. వాళ్ళు వుండేదాన్ని అక్క కదయ్యా మనముండేది!
16. స్వామి అనుగ్రహము
17. మాష్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య శ్రీ భరద్వాజ మాస్టారు గారు
22. శ్రీ మాష్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర